సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం। 25। ఆగస్టు। 2024



30.291 టీఎంసీల నిల్వ

సోమశిల : జలాశయంలో శనివారం సాయంత్రానికి 30.291 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 16,967 క్యూసెక్కుల వంతున వరద వచ్చి చేరుతోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.73,950
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.6,695
మూడు శాతం జీఎస్టీతో	రూ.6,896
నవర (8 గ్రాములు)	రూ.55,168

గరిష్టం/కనిష్టం
39.1 /28.1

వాతావరణం

జిల్లాలో ఆదివారం పగలు అధిక వేడి వాతావరణం ఉంటుంది. రాత్రి ఉరుములు మెరుపులతో ఆకాశం మేఘావృతంగా ఉంటుంది. గాలిలో తేమ 41 శాతం ఉంది.

పసిబిడ్డ నుంచి ముసలి వరకు బాధితులే



సమాజంలో కేవలం మహిళా వైద్యులు, వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్య మాత్రమే కాదు. పసి బిడ్డ నుంచి పండు ముసలి వరకు అత్యాచార బాధితులే. కోల్‌కతా ఘటన వైరల్ అయింది కాబట్టి దీని గురించి వైద్య విద్యార్థులు మాట్లాడుతున్నారని కాదు. ఆడ పిల్లకు ఎలాంటి రక్షణ లేదు. అత్యాచారం చేసి దారుణంగా చంపేస్తున్నారు. ఇలాంటి వారికి తక్షణమే ఉరిశిక్ష అమలు చేయడం ద్వారా రేపిస్టుల్లో భయం కలిగించాలి. – డాక్టర్ తేజస్విని, జీజీహెచ్

జూనియర్ డాక్టర్ల పోరాటం స్ఫూర్తిదాయకం



కోల్‌కతాలోని ఆర్జీ కర్ ఆస్పత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచారం పాశవికమైంది. న్యాయం చేయాలని అక్కడ డాక్టర్లు చేస్తున్న ప్రదర్శనపై అల్లరి మూకలు దాడులు చేయడం మరింత బాధకు గురిచేసింది. దీన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా జూనియర్ వైద్యులు తమ విధులను బహిష్కరించి చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం. ఈ పోరాటంతో సుప్రీంకోర్టు ముందుకొచ్చి టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసింది. దోషులను శిక్షించి డాక్టర్లకు భరోసా కల్పించాలి. – గంగాధర్, ప్రభుత్వ పెద్దాస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్

డాక్టర్లకు భద్రత కల్పించాలి



మేము ఇల్లు, వాకిలి వదిలి రోగులకు సేవ చేస్తుంటే కొంత మంది తాగొచ్చి దాడులు చేస్తున్నారు. మరికొందరు మహిళలనే మర్యాద, ఆలోచన కూడా లేకుండా నీచంగా ప్రవర్తిస్తున్నారు. రాత్రిళ్లు డ్యూటీలు చేసే సమయంలో మహిళా డాక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్లపై దాడులు చేసే వారిపై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరించాలి. తక్షణమే అలాంటి వారిని అరెస్ట్ చేసి శిక్షించాలి. డాక్టర్లకు భద్రత కల్పించాలి. – ఎండీ హనీఫ్, జూనియర్ డాక్టర్



న్యూస్‌రీల్

పొగాకు రైతులకు ఎరువుల సరఫరా

మర్రిపాడు: 2024–25 పంట కాలానికి సంబంధించి పొగాకు రైతులకు అవసరమైన ఎరువులను బోర్డు క్రాప్ కమిటీ సరఫరా చేస్తుందని డీసీపల్లి వేలం నిర్వహణాధికారి జీ రాజశేఖర్ తెలిపారు. ఎరువులు కావాల్సిన రైతులు సెప్టెంబర్ 5వ తేదీలోగా సూపర్‌వైజర్‌ను సంప్రదించి ఇండెంట్ ఇవ్వాలన్నారు.ఒక్క బ్యారెన్‌కు అడ్వాన్స్‌గా రూ.8 వేలు పొగాకు అమ్మకా ల్లో మినహాయించడం జరిగిందన్నారు. అమ్మోనియా సల్ఫేట్ 12 బస్తాలు, డై అమ్మోనియం ఫాస్ఫేట్ 5 బస్తాలు, ఎస్ఓపీ 7 బస్తాలు, కాల్షియం నైట్రేట్ 7 బస్తాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎరువులు కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

తమ్ముళ్లూ.. ఇదేం పనయ్యా..

- వైఎస్సార్‌సీపీ నేత ఇల్లు కట్టుకుంటుంటే అడ్డుపడిన టీడీపీ నేతలు
- కమిషనర్‌పై ఒత్తిడి తెచ్చి ఆపించే ప్రయత్నం
- నిలిపేయాలంటూ ఆనం ద్వారా ఆదేశాలు
- కోర్టు ఇన్‌జంక్షన్ ఆర్డర్ ఉత్తర్వులు ఉన్నా.. రౌడీయిజం

ఆత్మకూరు: టీడీపీ నేతల రాజకీయ కక్షపూరిత చర్యలు హద్దు మీరుతున్నాయి. వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడు తన సొంత స్థలంలో ఇల్లు కట్టుకుంటుంటే అక్రమ స్థలం, నిర్మాణాన్ని ఆపేయాలని మున్సిపల్ కమిషనర్‌తో ఒత్తిడి చేయించే ప్రయత్నం చేశారు. ఆ స్థలం పక్కా రిజిస్టర్ పట్టాని తేల్చి కమిషనర్ చెప్పినా.. ఆపేయాలని ఆనంతో చెప్పించారు. మున్సిపల్ కమిషనర్ ఈ విషయంలో తాను అడ్డుపడలేనని స్పష్టం చేయడంతో ఆయనకు వ్యతిరేకంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ విషయాలు గమనిస్తున్న స్థానికులు ఇంత విచ్చలవిడి తనం ఏందంటూ టీడీపీ నేతల వైఖరిని అసహ్యించుకున్నారు. ఆత్మకూరు పట్టణంలోని వెంకట్రావుపల్లిలో సర్వే నంబరు 175లో 25 అంకణాల స్థలాన్ని వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు అయిన శాంతమ్మ, హజరత్‌రెడ్డి దంపతులు ఏడాదిన్నర క్రితం కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకున్నా రు. శ్రావణమాసంలో ఇల్లు కట్టుకునేందుకు శనివారం భూమి పూజ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో టీడీపీ చోటా నేత బాలకృష్ణ ఇది తమ బంధువుల స్థలమని, పనులు చేయడానికి వీల్లేదని అడ్డుకున్నాడు. ఇదే విషయాన్ని టీడీపీ స్థానిక నేత చల్లా రవికుమార్‌రెడ్డికి చెప్పి.. ఇంటి నిర్మాణాన్ని అడ్డుకోవాలని అధికారులపై ఒత్తిడి చేయించాడు. చివరకు మంత్రి ఆనంతో కూడా కమిషనర్ షేక్ ఫజులుల్లాకు చెప్పించారు. అయితే ఆ స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు అన్ని పరిశీలించిన కమిషనర్ పత్రాలు సక్రమంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ క్రమంలో శాంతమ్మ, కృష్ణారెడ్డి దంపతులు ముందుగా కోర్టు నుంచి ఇన్‌జంక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నారు. దీన్ని జీర్ణించుకోలేని టీడీపీ నేతలు పది మంది టీడీపీ కార్యకర్తలతో కలిసి చల్లా రవికుమార్‌రెడ్డి ము న్సిపల్ కార్యాలయంలో ధర్నాకు దిగారు. కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీపీఓ సురేంద్ర వారి కి సర్దిచెప్పినా వినిపించుకోలేదు. అక్రమంగా నిర్మా ణం జరుగుతుందని, వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు పెట్టాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఒత్తిడి తట్టుకోలేక టీపీఓ సురేంద్ర అప్రూవల్ తీసుకోదలేని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారం ఉందనే అహంతో టీడీపీ నేతలు వైఎస్సార్ సీపీ మద్దతుదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న విషయంపై స్థానికులు పలువురు మండిపడ్డారు.

గణనీయంగా పెరిగిన సీజీఎస్‌టీ చెల్లింపులు

- ఏపీ కమిషనర్ (ఆడిటింగ్) పి.ఆనంద్‌కుమార్



నెల్లూరు సిటీ: గడిచిన ఏడేళ్లల్లో జీఎస్‌టీ చెల్లింపులు గణనీయంగా పెరిగాయని సెంట్రల్ జీఎస్టీ ఏపీ కమిషనర్ (ఆడిటింగ్) పి.ఆనంద్‌కుమార్ తెలిపారు. నగరంలోని యాష్ పార్క్ హోటల్‌లో జీఎస్టీ అమల్లోకి వచ్చి ఏడేళ్లు అయిన నేపథ్యంలో సాధించిన ప్రగతి, భవిష్యత్ కార్యాచరణపై శనివారం సెమినార్ జరిగింది. చాంబర్ ఆఫ్ కామర్స్, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా నెల్లూరు బ్రాంచ్ సంయుక్తంగా నిర్వహించారు. కమిషనర్ ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ఒకే విధమైన గూడ్స్ సేల్స్ ట్యాక్స్ (జీఎస్టీ) విధానాన్ని భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. జీఎస్టీ విధానం రాకముందు కేవలం 70 లక్షలు మాత్రమే పన్ను చెల్లింపుదారులు ఉండేవారన్నారు. ప్రస్తుతం ఆ సంఖ్య 1.40 లక్షలకు పెరగడం జీఎస్టీ సాధించిన ఫలితమన్నారు. వ్యాపారాలందరూ జీఎస్టీ విధానం ద్వారా సకాలంలో కచ్చితమైన పన్నులు చెల్లిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు ఆడిటర్లు, వ్యాపారవేత్తలు కమిషనర్ ఆనంద్‌కుమార్‌ను సత్కరించారు. ఈ సమావేశంలో నెల్లూరు ఆడిట్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ ఉషాకిరణ్, చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ సీహెచ్ యువ రాజేష్, డైరెక్టర్ కె.గురుబ్రహ్మం, దాసా లక్ష్మీనారాయణ, నెల్లూరు ఆడిట్ సర్కిల్ సూపరింటెండెంట్లు మల్లెల శ్రీనివాస రావు, ఎ.జ్ఞానేంద్రకుమార్, ఇన్‌స్పెక్టర్లు, ఆడిటర్లు, వ్యాపారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవం.. వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం



గొలగమూడి వీధుల్లో వెంకయ్యస్వామి రథోత్సవం

వెంకటాచలం: మండలంలోని గొలగమూడిలో కొలువైన భగవాన్ శ్రీవెంకయ్యస్వామి 42వ ఆరాధన మహోత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. ఉత్సవాలు చివరి రోజు కావడంతో వేకువ జామునే స్వామి వారిని కాకడ హారతితో మేల్కొల్పారు. అనంతరం పాలు, గంధం, విభూతి, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. పట్టుపీతాంబర వస్త్రాలు, విశేష పుష్పాలతో స్వామి వారిని అలంకరించారు. ఆశ్రమంలో ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనాన్ని కల్పించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆశ్రమ కార్యనిర్వాహణాధికారి బాల సుబ్రహ్మణ్యం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దంపతులు వెంకయ్యస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

నేత్రపర్వం.. రథోత్సవం

ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం రథోత్సవం గొలగమూడి వీధుల్లో నేత్రపర్వంగా జరిగింది. స్వామి వారిని స్వర్ణాభరణాలు, ప్రత్యేక పూలతో అలంకరించి రథంపై ఆశీనులను చేశారు. భక్తుల కోలాహలం మధ్య ఈ రథోత్సవం సాగింది. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. రథోత్సవానికి పచ్చా శ్రీహరి నాయుడు బ్రదర్స్ ఉభయకర్తలుగా వ్యవహరించారు. పలుచోట్ల వెంకయ్యస్వామి భక్తులు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు.

నేత్రపర్వం.. తెప్పోత్సవం

ఆరాధన మహోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి తెప్పోత్సవం నేత్రపర్వంగా సాగింది. విశేష పుష్పమాలికలతో అలంకరించిన తెప్పపై వెంకయ్యస్వామి ఉత్సవమూర్తిని ఉంచి ఉత్సవం జరిపారు. అంగరంగ వైభవంగా సాగిన తెప్పోత్సవాన్ని భక్తులు కనులారా వీక్షించారు. తెప్పోత్సవాన్ని వీక్షించేందుకు వేలాది సంఖ్యలో కోనేటి కట్టపై చేరడంతో పోలీసులు నలువైపులా గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. దీంతో ఆరాధన మహోత్సవాలు ముగిశాయి.



తెప్పోత్సవం

వైఎస్సార్‌సీపీ టీచర్స్ విభాగ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): వైఎస్సార్‌సీపీ టీచర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే చంద్రశేఖరరెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. దీంతో పలువురు అధ్యాపకులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై నమ్మకంతో తనకు మరో బాధ్యతను అప్పగించారని, ఉపాధ్యాయుల సమస్యలపై, హక్కుల సాధనకు అలుపెరగని ఉద్యమం చేస్తా నని చెప్పారు.



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

31 లోపు ప్రతిపాదనలు పంపాలి

నెల్లూరు (టౌన్): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్స్ 2024కు సంబంధించి ఈ నెల 31వ తేదీలోపు డిప్యూటీ డీఈఓ, ఎంఈఓల ద్వారా జిల్లా కార్యాలయానికి ప్రతిపాదనలు పంపాలని డీఈఓ పీవీజే రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు సంబంధిత డిప్యూటీ డీఈఓలు, ఎంఈఓలను సంప్రదించాలన్నారు.

సకాలంలో టీకాలు వేయాలి

కొడవలూరు: గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు నిర్దేశించిన టీకాలను సకాలంలో వేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఉమామహేశ్వరి ఆదేశించారు. కొడవలూరు పీహెచ్‌సీని శనివారం ఆకస్మికంగా సందర్శించారు. టీకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడారు. టీకాలు వేసిన వెంటనే ఆన్‌లైన్లో నమోదు చేయాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులను సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్లో చూపించాలని ఆదేశించారు. వైద్యాధికారి రామకృష్ణ, పీహెచ్‌ఎస్ శైలజ, స్టాఫ్ నర్సు వెన్నెల, హెచ్‌ఎస్ రామ్మోహన్, హెచ్‌ఏ షఫీఉద్దీన్, ల్యాబ్ టెక్నీషియన్ మెర్సీ పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఉమామహేశ్వరి

జీజీహెచ్‌లో అనుమానాస్పదంగా వృద్ధుడి మృతి

నెల్లూరు(క్రైమ్): అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి చెందిన ఘటన నగరంలోని జీజీహెచ్‌లో శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. తలకు తీవ్ర గాయమై పాత బిల్డింగ్ వెనుకవైపు ఉన్న సైడ్‌కాలువపై గుర్తుతెలియని వృద్ధుడు (55) మృతి చెంది ఉన్నారు. మృతదేహం పూర్తిగా కుళ్లి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండటంతో దర్గామిట్ట పోలీసులకు ఆస్పత్రి సిబ్బంది సమాచారం అందించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. గుర్తుపట్టలేని విధంగా తయారై ఉంది. కాగా మృతదేహం పడి ఉన్న బిల్డింగ్ వద్ద గల క్రానిక్ వార్డు కిటికీల గ్రిల్స్ తొలగించి ఉన్నాయి. అక్కడ చికిత్స పొందుతూ ప్రమాదవశాత్తూ పైఅంతస్తు నుంచి కిందపడటంతో మృతి చెందారా.. లేక కిందికి దూకేశారా.. ఎవరైనా ఏమైనా చేశారాననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మృతదేహాన్ని మార్చురీకి తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు. క్రానిక్ వార్డులోని సిబ్బందిని పోలీసులు ఆరాతీయగా, తమకు తెలియదని వారు సమాధానమిచ్చారు. తీవ్ర దుర్గంధం వెదజల్లేంత వరకు స్థానికంగా ఉన్న భద్రత సిబ్బంది, ఆస్పత్రిలోని సిబ్బంది గుర్తించలేదంటే జీజీహెచ్‌లో భద్రత ఏపాటిగా ఉందో అర్థమవుతోంది.



విద్యుత్ బిల్లులను నేడూ చెల్లించొచ్చు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు ఆదివారం యథావిధిగా పనిచేయనున్నాయని ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్‌ఈ విజయన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

‘లాఖ్‌పతి దీదీ’ ప్రత్యక్ష ప్రసారం నేడు

నెల్లూరు(దర్గామిట్ట): స్వయం సహాయక సంఘాల మహిళలను లక్షాధికారులను చేసే లక్ష్యంతో చేపట్టిన లాఖ్‌పతి దీదీ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. ఈ మేరకు కలెక్టరేట్ నుంచి శనివారం ఒక ప్రకటన విడుదలైంది. మహారాష్ట్రలోని జల్‌గావ్ నుంచి దేశంలోని స్వయం సహాయక సంఘాల మహిళలతో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడనున్నారని చెప్పారు. కలెక్టర్, డీఆర్డీఏ పీడీ తదితరులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

పొదలకూరు నిమ్మ ధరలు



పెద్దవి: రూ.100
సన్నవి: రూ.60
పండ్లు: రూ.40

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

■ఒకే సం//లో 10th/ఇంటర్ పాస్! దూర విద్య ద్వారా BA, B.Com, BSc, BBA, BCA, BLIS, MA, M.Com, MCA, MBA, MLIS & Ph.D (Nursing). Cont: 9030030126. [T-2257]

DIRECT FINAL YEAR

■**Last Chance:** 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA, Regular/lateral entry.9381287629 [T-2256]

■డైరెక్ట్ 10th, ఒకే సం॥లో ఇంటర్ B.Tech, M.Tech, MBA, MCA, M.Sc, M.Com, MA, M.VOC, MLisc, BCA, BBA, B.Sc, B.Com, B.A, BLisc, B.VOC, P.hd, RIPS-Nellore @ 8008010144. [NA-5418]

REAL ESTATE

■నెల్లూరు పట్టణం, నెల్లూరు పరిసర ప్రాంతాలలో ఇళ్ళు, ఇంటి స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్‌లు కావాలంనుకుంటే కాల్ చేయండి సెల్ : 95157 49955. [NA-11182]

■స్థలాలు, పొలాలు, ఇళ్ళు, ఎలాంటి ప్రాపర్టీస్ అయినా కొనదలచిన వారు సంప్రదించండి. Star Properties, Nellore. సెల్ : 90140 03006, 91602 00300. [NA-2889]

FLAT FOR SALE

■RTC బస్టాండ్ దగ్గర, అరవిందనగర్, స్ప్రింగ్ నెస్ట్ అపార్ట్‌మెంట్‌లో 1650 చ॥అ॥ల, లాస్ట్ ఒక 3BHK FLAT అమ్మకానికి కలదు. ఫోన్: 96770 10777 [V-2660]

■నెల్లూరు పార్థసారథినగర్‌లో తూర్పు ఫేసింగ్, ఫుల్ ఉడ్‌వర్క్ గల 2BHK ఫ్లాట్ (1100Sft) అన్ని వసతులతో అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్రదించండి: 91002 95397. [NA-23690]

■నెల్లూరు టెక్కెమిట్ట ఇందిరామేనర్ అపార్ట్‌మెంట్ 3rd Floor, East Face 2BHK Flat, 1235 Sqft For Sale. Cont : Dr.P.N.గోవర్ధన్ రెడ్డి Eye Specialist. Mobile : 94402 78308. [NA-652]

■నెల్లూరు ముత్తుకూరురోడ్ P.S.R కళ్యాణ మండపం వెనుక S.S.R క్రిస్టల్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా వున్న 2 & 3 BHK డీలక్స్‌ఫ్లాట్స్ అమ్మబడును.Ph:93922 34591. [NA-2693]

■నెల్లూరు ధనలక్ష్మీపురం, బొల్లినేని నర్సింగ్ కాలేజీ దగ్గర మెయిన్ రోడ్డులోని నూతన అపార్ట్‌మెంట్‌లో 100% వాస్తుతో 2BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీ టూ ఆక్యుపై. 9959243663 [G-162]

HOUSE FOR SALE

■**Nellore New Milatary Cly. Nr.** Nippocentre Indp House G-FLR (old) on 29 Ankanalu (E/F) for Sale Owner: Ph: 9393375565 [H-804851]

■నెల్లూరు బోసుబొమ్మ దగ్గర ABM కాంపౌండ్‌లో క్లియర్ టైటిల్ గల 30అం॥ స్థలములో 17అం॥ కట్టుబడిగల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 96183 35995. [NA-2700]

■**Sale** 33.33 అం॥ స్థలంలో 70 అం॥ కట్టుబడి కలిగిన దక్షిణం వాకిలి ఇల్లు, వేదాయపాలెం, విక్రమ్‌నగర్ నందు అమ్మబడును.(స్వీట్ గ్రౌండ్ వాటర్). వివరములకు సంప్రదించండి: 89855 83309. [NA-643]

LEASE / RENT

■గోడౌన్ లీజుకు కలదు: హరనాథపురం NH-5 దగ్గరలో 7200 Sqft 4 డోర్లతో ఏ రకమైన వస్తువులు భద్రపరుచుటకు బాడుగకు కలదు. సెల్ : 98489 20567, 94909 59859. [NA-6560]

PLOT FOR SALE

■నెల్లూరు సిటీ, మాగుంట లే అవుట్‌లోని Enel Hospital దగ్గర ప్లాటు నెం.142 విస్తీర్ణం 33 1/3 అంకణములు స్థలం అమ్మబడును. సంప్రదించండి: 89787 10977, 97040 11919. [NA-944]

■నెల్లూరు టౌన్‌లో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ నందు ప్లాట్లు అమ్మకమునకు కలవు. 1 అంకణం రేటు: 60,000. మురళీరెడ్డి ప్రాపర్టీస్. సెల్ : 89776 66665, 90525 48944. [NA-23689]

■22సెంట్లు 7.50లక్షలకే 96 శ్రీగంధం మొక్కలతో ప్రకాశం జిల్లా, అద్దంకి దగ్గర పూర్తి డెవలప్‌మెంట్స్‌తో శ్రావణమాసం ఆఫర్ బ్యాంకాక్ ట్రిప్ (6 రోజులు) సంప్ర॥ ✆ 9523456789 [B-1248571]

ప్రకటన గోరంత స్పందన కొండంత

■నెల్లూరు నుడా పరిధిలో పొట్టేపాళెం, కొండ్లపూడి దగ్గరలో అం॥ 80వేలు NUDA, RERA అన్ని వసతులతో బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. జిల్లాలో అన్ని చోట్ల ప్లాట్లు కలవు. 6300535661. [NA-23606]

■నెల్లూరు ఆత్మకూరు బస్టాండు, రైల్వేస్టేషన్ నుండి 2.5 km దూరంలో, రంగనాథస్వామి గుడి నుండి 1.5 km దూరంలో NUDA లేఅవుట్‌లో తూర్పు ఫేసింగ్ 25 అం॥ల ప్లాట్లు అమ్మబడును. 1 అం॥ రేటు: 1,10,000. సెల్ : 7729893279. [NA-23691]

■గజం 2499/-కే హైదరాబాద్ హైవే నార్కట్‌పల్లి దగ్గర 4 లైన్ రోడ్డు పక్కన ఫాంల్యాండ్ వెంచర్‌లో కాటేజెస్, స్విమ్మింగ్‌పూల్, గోశాల, ఎర్రచందనం, పండ్ల మొక్కలతో 1210గజాలు (10 గుంట లు) ప్లాట్లు కలవు. ఫోన్: 9390261598 [HA-10862]

LEASE

■నెల్లూరు జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటి టౌన్‌లో RTC డిపో ప్రక్కన 700 అం॥ ఖాళీ స్థలం లీజుకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి : 94404 98477, 63009 65187. [NA-23694]

TO-LET

■**Doctor Consultation Rooms Available** at MOGARALA COMPLEX, Pogathota from September. Contact : 79959 57489, 98498 71543 (Whatsapp) [NA-2]

■టెక్కెమిట్ట నలంద అపార్ట్‌మెంట్ వెనుక వైపు శ్రీనివాస అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్‌లో 2BHK Flat అటాచ్డ్ బాత్‌రూం & అన్ని సౌకర్యములతో అద్దెకు. 9347100725, 99858 72495. [NA-23632]

SERVICES

■బబ్లీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి: 2347011. [NA-5408]

BUSINESS OFFER

■ద్వారకాఎంటర్‌ప్రైజెస్‌పేపర్‌ప్లేట్స్ & LED మిషన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9810515624, 8800496710 [G-2157]

GOLD FINANCE

■బ్యాంకులలో వివిధ తాకట్టు సంస్థలలో ఉన్నవి బంగారు వేలం సమయానికి విడిపించి మార్కెట్ ధర ప్రకారం స్పాట్ క్యాష్ ఇవ్వబడును. సెల్: 98851 82772, 62813 46878. [N-1253567]

HEALTH CARE

■అడ్రసు మార్పు-Dr. P.N.గోవర్ధన్ రెడ్డి M.S., D.O.M.S., కంటివైద్య నిపుణులు క్రొత్త అడ్రసు ఇప్పుడు పొగతోట హోటల్ వెంకటరమణ ప్రక్కన ఇండస్ ఇండ్ బ్యాంక్ ఎదురుగా నెల్లూరు. సంప్ర: 0861-2325488, 91549 64308. [N-650]

MARRIAGE SERVICES

■శ్రీకామాక్షితాయి మ్యారేజ్ బ్యూరో పరిచయం మాది - పరిశీలన, నిర్ణయం మీది. పెళ్ళిళ్ళకు, శుభకార్యములకు క్యాటరింగ్ చేయబడును. సంప్ర: శ్రీకాంత్ శర్మ. సెల్: 8106942520. [N-1246178]

SALES & SERVICES

■కంగన్ వాటర్ మిషన్స్ కొనదలచిన వారు, వాటర్ మిషన్స్ ఈ సర్వీసులు, రిపేర్లు, కొత్త మిషన్స్ Installation కొరకు సంప్రదించండి. సెల్ : 99594 66597, 90003 40430. [NA-23692]

WANTED

■**AIMS Hospital, Nellore Requires :** Pharmacy Manager (Salary:18,000-25,000) Depends on Experience)Pharmacists. (Male /Female).Contact:9246421791,9848766362. [NA-6567]

■**Wanted Accountants-2:** Qlf: CA (Inter) with Tally Experience. Plus 2yrs. Exp.in Auditor office. Salary: 12 k to 20k.contact : 63021 58460 [NA-704]

■**A established Granite Marble and** tiles Showroom required urgently 1. Accountant, 2. Must knowledge of tally.. Salesman 2. Contact : 99489 99479. [NA-6]

■**Wanted Maths (1-3) Teacher &** Wardens (Male / Female). Sri Netaji Pilot High School, Nellore. Further Details Contact : 94414 34138, 85005 52203. [NA-11190]

■**Electric Vehicles Service Engineer** Timings : 10AM - 7PM, Salary: 12K to 15K. Education : ITI or B.Tech, Electrical Experience : 1 to 2 Years.Incentives Also Provided On Sales. Contact: 99596 75360. [NA-5419]

■**Wanted Teachers to Teach Telugu,** English, Maths, Science 3rd to 7th Class. St.Mary School, Haranadhapuram, Nellore or Send Resume Through what's App : Number : 89855 83309. [NA-644]

■**Wanted Experience IIT Maths & Social** Teachers for High School, English & Telugu Teachers for Primary, Activity Teachers for Pre Primary & Life Skills Trainer to work in a School at Vedayapalem. 99638 26419. [NA-6568]

■**Wanted Counsellorefor an** Overseas Education with good communication skills having relevant career experience to handle Overseas University Admission Process Independently (Salary Negotiable). Further Details Contact : 91084 02666. [NA-23683]

■ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ / పురుషులు కావలెను. Qul:10th-డిగ్రీ, Sal: 20k-30k మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692 [G-9010]

■నెల్లూరు బి.వి.నగర్ సాయిబాబా గుడి నందు పని చేయుటకు పూజారి కావలెను. వివరాలకు సంప్రదించండి:9849614356, 9848186906. [NA-23653]

■ప్రముఖ హోమ్ సర్వీసెస్ నందు హౌస్‌కీపింగ్ చేయుటకు యువతి, యువకులు కావలెను. వివరాలకు సంప్రదించండి: 70237 78899. [NA-23695]

■కోవూరు, చిన్నపడుగుపాడులోని ఇమ్మానుయేల్ బాప్టిస్ట్ చర్చి నందు అనుభవం గల పాస్టర్ కావలెను. నెల్లూరు వారికి ప్రాధాన్యత. సంప్రదించండి: 96421 29446, 98491 20052. [NA-23693]

■మా ఆఫీసు నందు TeleCaller, HR మేనేజర్ అర్జెంటుగా కావలెను. Exp 3 to 5 yrs. Qlf : Degree to PG. 9 to 5 PM. వివరాలకు సంప్రదించండి : 94930 27149. [N-1253573]

■కోవూరులోని ప్రముఖ ఫీడ్ ఫ్యాక్టరీలో పని చేయుటకు Tally & Income Tax Accounts లో అనుభవముగల అకౌంటెంట్స్ కావలెను. సంప్ర: 70133 32153, 97015 15664. [NA-11191]

■**PK Assc.** నందు EMI పద్ధతిలో Gold అమ్ముటకు మండలాల వారీగా సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 15000/- + ఇన్సెంటివ్. సెల్ : 89856 96117, 63034 03389. [NA-11192]

■ప్రొఫెషనల్ కొరియర్స్. B.V.నగర్ బ్రాంచ్ నందు పని చేయుటకు లేడీ స్టాఫ్ కావలెను. కంప్యూటర్ నాలెడ్జి ఉన్న వారికి ప్రాధాన్యత, నెల్లూరు. సంప్రదించండి: 91603 59908, 97044 52908. [NA-649]

■హెల్పర్స్ : నెల్లూరు B.V.నగర్‌లోని హోల్‌సేల్ ఆటో స్పేర్స్ పార్ట్స్ షాపులో పని చేసేందుకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 99851 57449, 94405 89300. [NA-2702]

■మా దాల్ మిల్‌లో పని చేయుటకు గుమస్తా మరియు అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి (నెల్లూరు) సెల్: 99493 29944. [NA-699]

■టైడ్ డయాగ్నోస్టిక్స్, పొగతోట, నెల్లూరు నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన ల్యాబ్ టెక్నీషియన్లు కావలెను. (మహిళలకు ప్రాధాన్యత). 99636 65571, 90323 56555. [NA-2892]

■శారీస్ మరియు రెడిమేడ్స్ నందు పని చేయుటకుఅనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్ హెల్పర్స్ బాయ్స్, గర్ల్స్, సూపర్‌వైజర్స్, టైలర్స్ కావలెను. సెల్: 9398644232, 9492221910 [NA-23600]

■స్నేహ కౌన్సిలింగ్ & మైండ్ థెరపీ సెంటర్ నెల్లూరు. లేడీ రిసెప్షనిస్టులు కావలెను. జీతం : 10k, టైం : 10 AM to 8 PM. వివరాలకు సంప్రదించండి. సెల్ : 93467 08090. [NA-23675]

■రామూస్ సూపర్ మార్కెట్, నందాస్ కాంప్లెక్స్, గాంధీనగర్, నెల్లూరు నందు పని చేయుటకు క్యాషియర్స్(లేడీస్‌మాత్రమే)డేటాఎంట్రీఆపరేటర్, గోడౌన్ ఇన్‌చార్జ్ కావలెను. సంప్ర: 9849997918. [NA-700]

■మా హాస్పిటల్ నందు పని చేయుటకు నలుగురు అమ్మాయిలు కావలెను. అర్హత : 10th or Inter. జీతం : 8500. వసతి సౌకర్యం కలదు. సెల్ : 95059 90009. [NA-11185]

■అనుభవజ్ఞులైన Male & Female నర్సులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వివరాలకు SSK Global Diabetic Center, Nellore. Cell : 99631 78776. [NA-11187]

■జిరాక్స్ షాపు నందు పని చేయుటకు Computer అనుభవం ఉన్న యువతీ యువకులు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 91607 11786. [NA-11188]

■**KTM** బైక్ షోరూం నందు పని చేయుటకు అనుభవం గల సర్వీస్ అడ్వైజర్స్ కం కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. బయోడేటాతో సంప్ర: **HDFC** బ్యాంక్ ఎదురు, వేదాయపాళెం.NLR 70135 69269. [NA-646]

■మీరు ఉన్న చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించవచ్చు. (పార్ట్ / ఫుల్ టైం), 100% ఎటువంటి ఫీజులు ఉండవు. సంప్ర : 97015 05819 [V-823822]

■**AVR** వెహికల్ లోన్స్, హోంలోన్స్‌లో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు నెల్లూరు, నాయుడుపేట, కావలికి అర్జెంట్‌గా కావలెను. Q: ఇంటర్ ఆపైన. Exp. O to 2 ✆ 96032 55415 [O-190017]

■హౌస్ కీపింగ్ స్టాఫ్(జీ:19,400), సె.గార్డు(జీ: 16,000,అన్నిమండలాల్లో)టెంపుల్ సె.గార్డ్ (జీ: 13,000), ITIటెక్నీషియన్స్(జీ:16,500) అన్ని రకాల ప్రభుత్వబెట్ సోర్సింగ్ ఉద్యోగాలకు: 9059054495. [T-2263]

■మీ ఇంటివద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి న్యూ రికార్డ్స్ రాయటం స్త్రీ పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం 12,000/-. ఫోన్ : 70756 56208 [V- 6551]

■నెల్లూరు టౌన్‌లో ఇన్నోవా కారు నడుపుటకు మంచి అనుభవము వున్న డ్రైవర్ వెంటనే కావలెను. సంప్ర: Ph: 7672000200/ 7671000100. [HA-534]

■హరేకృష్ణ హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం, జీ: 18K. ఫోన్: 9640258899, 9640468899 [H-796269]

■షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి సూపర్ వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు,వాచ్‌మెన్స్,హౌస్‌కీపింగ్, భార్యాభర్తలు కావలెను. 9391036931, 9246585901 [HA-14548]

■కన్సల్టెన్సీ కాదుVIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా,నర్సులు, వంటవారు,RMP&డాక్టర్స్ కావలెను.జీ: 15-40 వేలు, ఫ్రీ రూమ్+భోజనం.HYD. ఫోన్: 7995984445 [HA-98255]

■**MS** కంపెనీలో ఇంటి వద్దనే ఉండి టెలికాలింగ్ చేయుటకు పార్ట్ టైం / ఫుల్ టైం, మేల్ / ఫిమేల్ కావలెను. Qly: 10th, జీతం: 16000 to 18000. ఫోన్: 9550853907,8885238709 [HA-496]

■**GMR** రియల్ ఎస్టేట్ కంపెనీ నందు Director, GM, AGM, HR, సేల్స్ మేనేజర్, టీం లీడర్,టెలికాలర్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా కావలెను. జీతం: 10K to 50K, Qlf: 10th to MBA. Ph: 77806 97125, 63057 83051. [N-1253570]

■ప్రముఖ Diagnostic Center నందు పని చేయుటకు Front Office Staff కావలెను. (Computer పరిజ్ఞానం) కనీసం 2 సం॥ అనుభవం కలిగి ఉండవలెను. లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Cont : Neuberg S.S. Diagnostics, Opp: Vijaya Mahal Gate, Contact timing : 9.00 am to 1.00 pm. Ph: 91007 94331, 0861-2311055. [NA-5]

■సైట్ ఇంజినీర్స్ (సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్) సైట్ అకౌంటెంట్స్/సైట్ సూపర్‌వైజర్స్ / డ్రైవర్స్ కావలెను. మహారాష్ట్ర, కర్ణాటక మరియు తెలంగాణలో లిఫ్ట్ ఇరిగేషన్‌లో డ్రైవర్స్ హైవే అనుభవం ఉన్నవాళ్లు కావలెను. సంస్థ పేరు: PVC Projects, Hyd. కాల్: 040-23338080, adm.vineela@gmail.com. సంప్రదించు సమయం: 10am to 5pm [H-804858]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకోనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.